ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 25 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 92 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు



# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

**18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్**
**రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది**
**కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే**
**నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి**
**జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది**
**పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం**
**పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్**




**హైదరాబాద్,జూన్24:**
పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

**దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి**
**తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం**
**తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు**
**కేబినేట్‌లో సిఎం చంద్రబాబు వెల్లడి**

**అమరావతి,జూన్24:**
పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన



# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

**రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ**
**భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు**
**అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష**
**పటిష్టాంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన**

హైదరాబాద్,జూన్24:
చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.



# రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

**9 రోజుల్లో 9వేలకోట్లు ఖాతాల్లో జమ**
**దేశంలో గ్రీన్ రివల్యూషన్ ఘనత కాంగ్రెస్‌దే**
**రైతు భరోసా విజయోత్సవ సభలో డిప్యూటి సిఎం భట్టి**



హైదరాబాద్,జూన్24:
దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించదగ్గ రోజు, ఈరోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రుజువు చేసుకున్నామని అన్నారు.
70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో రూ. తొమ్మిది వేల కోట్లు వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహాను భావుడు రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్, రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్.. దేశంలో గ్రీన్ రెవల్యూషన్ తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని.. భూమి లేని నిరుపేద

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

**తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంజ్మూలం**
**నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు**
**బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్**
**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ**

హైదరాబాద్,జూన్24: దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల



# విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

**రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు**
**రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాం: తుమ్మల**

హైదరాబాద్,జూన్24: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డిలా వ్యవసాయంపై ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ



# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని..

అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయో గించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు

ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశిరచారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

-----

# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని



సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

## అక్రమాస్తుల కేసులో శ్రీధర్ విచారణ

హైదరాబాద్: అక్రమాస్తుల కేసులో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ను కస్టడీలోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారించారు. మంగళవారంతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్‌ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శ్రీధర్‌ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని

బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్‌పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్‌బీఐలో శ్రీధర్ పేరు మీద ఉన్న లాకర్‌ను ఆయన సమక్షంలోనే అధికారులు తెరిచారు. ఇందులో పెద్దఎత్తున ఆస్తిపత్రాలు, బంగారు ఆభరణాలు గుర్తించారు. వాటికి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చివరి రోజైన మంగళవారం మరికొన్ని లాకర్లు కూడా తెరిచే అవకాశం ఉంది.

# పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

న్యూఢిల్లీ,జూన్24:రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పామన్నారు. రైతులకోసం బీఆర్ఎస్ ఏమీ చేయలేదని.. రైతులకు ఇవ్వాల్సిన అన్నింటినీ బంద్ చేసిందని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర నిధులు వేశారని ఆరోపించారు. చెప్పిన మాట ప్రకారం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని రైతులు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 'సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తున్నాము. ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రాజీవ్ గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాము. కొంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదు. నాడు మన్మోహన్ సింగ్ చేశారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం చేసింది. అప్పటి ప్రభుత్వాలు నెలల తరబడి రైతుబంధు అన్నారు. పూర్తిగా కూడా చేయలేదు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా వేశాము. కష్టాలు, ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేశాం. పాత పథకాలు ఏవీ తీసివేయలేదు. గ్రామీణ తెలంగాణ మా గుండెల్లో ఉంటుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్ష కోట్లు రైతులకు ఖర్చు చేశాం. మాకు ప్రజలు ఐదు సంవత్సరాలు ప్రజలు సమయం ఇచ్చారు. మేము ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి ప్రజల ముందుకు వెళతాం.' అని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

# విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

తీసుకోలేదని అన్నారు. కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశామని గుర్తుచేశారు. రైతునేస్తం సభలో ఆయన మాట్లాడుతూ..తమను విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని చెప్పారు. బీజేపీ కూడా కేంద్రంలో రూ. 4లక్షలు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు నెలల వరకు కూడా రైతుబంధు వేయలేదని.. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొమ్మిది రోజుల్లోనే రూ.9వేల కోట్ల రైతు భరోసా ఇచ్చామని ఉద్ఘాటించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామంటే కొందరు నేతలు నమ్మలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు తెస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే రేవంత్ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులను మరువబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ఇంకా చాలా పథకాలు తీసుకురాబోతుందని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన తర్వాతనే తమకు ఓటు వేయమని అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నిజంగానే ఈరోజు దేశ చరిత్రలో లిఖించదగిన రోజని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం దేశ చరిత్రలో ఇంతవరకు ఎక్కడ జరగలేదని చెప్పారు. 'వ్యవసాయం అంటే కాంగ్రెస్. వ్యవసాయం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్ట్‌లు కట్టిందే కాంగ్రెస్. రైతుల కోసం ఉచిత కరెంట్‌ని, గిట్టుబాటు ధరను తెచ్చిందే కాంగ్రెస్. హరిత విప్లవాన్ని తెచ్చిందే కాంగ్రెస్. ఏ రాజకీయ పార్టీ వ్యవసాయం, రైతుల గురించి ఆలోచించలేదు. రైతుల కోసం బీఆర్ఎస్ ఏమి చేయలేదు. అందరి ఖాతాల్లో రూ.9000 కోట్లు వేస్తామని చెప్పామని.. అలానే వేశాం అని పేర్కొన్నారు.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

## విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

పుణె,జూన్24: అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.



# దేశాల మధ్య చిచ్చుపెడుతున్న అమెరికా..

## యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి.
## వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ – : పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు. తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్,




బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్, షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, లక్ష్మి, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్, గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

## -స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి.

**శంకరపట్నం/కరీంనగర్/జూన్ 24/అక్షరం న్యూస్ -:**
శంకరపట్నం మండల కేంద్రంలో మాడల్ స్కూల్లో మంగళవారం మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని వి.సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు,పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శేఖర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు డ్రగ్స్ వాడకంతో సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల పై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు సరదాగా మొదలై వ్యసనంగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు.తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి,మండలానికి మంచి ఫలితాలతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని,తమ ఆలోచన శక్తితో సమాజ అభివృద్ధికి,దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన 100 కు సమాచారం అందించడంతో వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలన్నారు. విద్యార్థులు,సామాన్య ప్రజలు పోలీసులకు సహాయ,సహకారాలు అందించాలన్నారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని,సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సతీష్ కుమార్, మహేందర్, కనక లక్ష్మీ,నాగలక్ష్మి, జ్యోతి, మధుకర్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి.
## ఖబడ్దార్ అంబేద్కర్ వ్యతిరేక శక్తులారా!!??
## జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**
ఖమ్మం జిల్లాలో వైరా మండలం సిరిపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ సిరిపురం గ్రామ ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం యొక్క చూపుడు వేలు,ముక్కు భాగాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ,దేశ ద్రోహం కేసులు నమోదు చేసి భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ మేధస్సును కీర్తిస్తూ ప్రపంచ మేధావిగా గుర్తిస్తుంటే ఇండియాలో మాత్రం ఇటువంటి ఘటనలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. బహుజన సమాజం ఇకనైనా సోయి తెచ్చుకొని అగ్రవర్ణ పార్టీలకు ఓట్లు వేయకుండా మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారం సాధిస్తే భవిష్యత్ లో అంబేద్కర్ కోసం మాట్లాడాలన్నా, విగ్రహాన్ని ముట్టుకోవాలన్నా భయపడేలా చట్టాలు చేయవచ్చన్నారు. అంబేద్కర్ వ్యతిరేక శక్తులారా ఖబడ్దార్



అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్,అల్లకొండ శరత్, ధనుంజయ్, సోను, జైసింగ్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




## మాదకద్రవ్యాల నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**
యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు. అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు.డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు.

డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్.
https://docs.google.com/forms/d/e/1FAIpQLSfPTiKYR2_TpXKGYY3tHodCgPCRI2O4vT30C63XIYyAAcGs8Q/viewform?pliR
డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సెలబ్రిటీల మెసేజ్ లు చూచుటకు లింక్
https://qr.me-qr.com/link-list/Q2AsYQqJ/show

ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,1టౌన్ సీఐ కరుణాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## సెక్యూరిటీ ఆఫీసర్ వంగల శ్రీనివాసరావు(అడిషనల్ మేనేజర్) కు నివాళులర్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ –**
: వంగల శ్రీనివాసరావు, అడిషనల్ మేనేజర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ గా ఎస్.ఎన్.పి. సి నందు విధులు నిర్వహిస్తూ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ సోమవారం ఉదయం స్వర్గస్తులయ్యారు, వారి స్వస్థలం ఇల్లందు, వారినీ 3 ఇంక్లైన్ బంగ్లోస్ ఏరియాలోని వారి క్వార్టర్ నందు ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,నాయకులు, అధికారులు, సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, ఫిట్ కార్యదర్శిలు,ఐఎన్టియుసి ఆల్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వారికి నివాళులు అర్పించడం జరిగింది, వారు మాట్లాడుతూ వారి మరణం అత్యంత బాధాకరం.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని. వారి కుటుంబానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ద్వారా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేయడం జరిగింది

# యువకులకు ఆదర్శంగా నిలవడం సంతోషకరం

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**
మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజన సంక్షేమ పాఠశాలలో చదువుకొని మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ కాలేజీ లో సీట్ సంపాదించిన కోక జోగారావు తోటి గిరిజన యువకులకు ఆదర్శంగా నిలవడం చాలా అభినందించదగ్గ విషయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్ లో దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీ లోని లింగాపూర్ గ్రామానికి చెందిన కొకా జోగారావుకు 47 ,700 రూపాయల చెక్కును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, వరంగల్లోని అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, మణుగూరు డిగ్రీ కాలేజీలో బిఎస్సి చదువుతూ స్పోర్ట్స్ కోటాలో బ్యాచిలర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇన్ కోచింగ్ నేషనల్ యూనివర్సిటీ మణిపూర్ లో చదవడానికి ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయం పొందిన అనంతరం ఎమ్మెస్సీ చదువుతూ స్పోర్ట్స్ కోచింగ్ తీసుకొని నేషనల్ లో ఎనిమిదవ ర్యాంకు, తెలంగాణ స్టేట్ లో ఒకటవ ర్యాంకు సాధించి సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ పంజాబ్ లోని పటియాలాలో సీటు సంపాదించాడని ఆయన అన్నారు. ఒక గిరిజన యువకుడు మొక్కవోని దీక్షతో స్పోర్ట్స్ కోటాలో సీట్ సంపాదించి తోటి జరిగిన యువకులకు ఆదర్శంగా నిలవడం సంతోషకరమని అందుకు అతనిని వారి తల్లిదండ్రులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంను తయారు చేయడం సంతోషకరం

## మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ (మోట) ప్రత్యేక అధికారి సుభాష్


**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**
తాతల కాలం నుండి పాటిస్తున్న గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి యువకులు తెలుసుకొని ఆచరించి కాపాడుకునే విధంగా గిరిజన మ్యూజియంను తయారు చేయడం సంతోషకరమని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ (మోట) ప్రత్యేక అధికారి సుభాష్ అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక అధికారి భద్రాచలం డివిజన్ లో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను ఆయన సందర్శించి మ్యూజియంలోని కళాఖండాలు పెయింటింగ్ చిత్రాలు డ్రైవర్ వంటకాలను ఆస్వాదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు కనువిందు కలిగేలా ట్రైబల్ మ్యూజియంను రూపొందించి పాత తరం గిరిజనులు వాడుకునే వస్తువులు మరియు ధరించే ఆభరణాలు చాలా బాగున్నాయని, మ్యూజియంలోని ప్రతి కళాఖండాలు సహజత్వం ఉట్టిపడేలా ఉన్నాయని అన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో రెండు రోజులు పర్యటన చేసి దేవాలయాలతో పాటు మ్యూజియంను కూడా సందర్శించడం వలన మంచి అనుభూతి కలిగిందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు సక్రమంగా అందుతున్నాయని అందుకు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తన ఛాంబర్ లో కలిసి గిరిజన గ్రామంలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించిన అనంతరం పిఓ వారిని సన్మానించి జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం

**కార్యక్రమం విజయవంతం చేయాలి**
**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**
**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**
**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**
**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**
**ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జితేష్ వి.పాటిల్,అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలసి ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణారావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.

రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్
పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, 58345 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని,దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి, దరఖాస్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వన మహోత్సవం లో భాగంగా 70 లక్షల మొక్కలను నాటేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వనమహోత్సవం లో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేలా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా
సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

## విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

**లెక్కల మాస్టార్‌పై ఫోక్సో కేసు నమోదు**
**విధుల నుంచి తొలగించిన ప్రభుత్వం**

సిమ్లా,జూన్(ఆర్ఎన్ఎ): 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ సైతం వెంటనే స్పందించిందని, నిందితుడుని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు. 'తీవ్రమైన,సున్నితమైన సమస్య'గా పేర్కొంటూ పాఠశాల డైరెక్టర్.. ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలని డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.



## వలస ఆదివాసీలకు పోలీసు వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా.

**జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్. జి. నరేందర్**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ -::**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేందర్ అలాగే పాల్వంచ సబ్ డివిజన్ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ పాల్వంచ మండలం రూరల్ పరిధిలో లోని వలస ఆదివాసి గ్రామమైన మల్లారం గ్రామపంచాయతీ లోని మామిడికుంట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలతో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేంద్ర మాట్లాడుతూ వలస ఆదివాసీలకు పోలీసు వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే ఎలాంటి సంఘవిద్రోహశక్తులకు సహకరించకూడదని మావోయిస్టులకు సహకారం చేయకూడదని ప్రజలు అందరూ ప్రశాంతంగా జీవించాలని పోలీసు వారికి సహకరించాలని అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి అందించగలరని తెలియజేశారు. అలాగే ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న కష్టాలు ఉన్న పోలీసు వారికి చెబితే వారికి ఎల్లవేళలా పోలీస్ వారు సహకారం చేస్తారని భరోసా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా మామిడికుంట ఆదివాసి గ్రామ ప్రజలకు దుప్పట్లు అలాగే చిన్నపిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందించడం జరిగింది. ఇందులో పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్ అలాగే వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# టీనేజ్ లవ్‌లో కూతురు

**మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక**
**ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని**
**మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు**

హైదరాబాద్,: హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడింది.

# పహల్గామ్ దాడిపై కొనసాగుతున్న ఎన్ఐ దర్యాప్తు

**ఉగ్రవాదుల ప్రవేశంపై కూపీ లాగుతున్న పోలీసులు**

న్యూఢిల్లీ,
పహల్గామ్ ఉగ్ర దాడిపై కేంద్ర సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. తాజాగా ఉగ్రవాదులు భారత్‌లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టగా అధికారులకు కీలక సమాచారం లభించింది. బాట్కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్లుగా ఒప్పుకున్నారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత.. ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని ఒక గుడిసెలో ఉన్నట్లుగా తేలింది. ఈ ఉగ్రవాదులకు స్థానికులైన పర్వైజ్, బషీర్ ఆహారం, ఇతర వసతులు కల్పించినట్లుగా తేలింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ చేరవేసినట్లుగా గుర్తించారు. ఇక ముగ్గురు ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని అబోటాబాద్ నుంచి ముజఫరాబాద్ మీదుగా పూంజ్-రాజౌరికి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దు కారిడార్ ద్వారా భారత్‌లోకి ప్రవేశించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇక నిఘా వర్గాల దర్యాప్తు మేరకు.. ముగ్గురు ఉగ్రవాదులు కూడా అధిక శిక్షణ పొందినవారుగా కనిపెట్టారు. శిక్షణలో అధునాతన పోరాట పటిమలు కలిగిన వారిగా తేల్చారు. అంతేకాకుండా రహస్య కదలికలు, మనుగడ వ్యూహాలు కలిగి ఉన్నట్లుగా తేలింది. పహల్గామ్‌కు ముందు జమ్మూకాశ్మీర్‌లోని స్పిన్నర్ ప్రాంతంలో జరిగిన దాడులతో పాటు పలు దాడుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉగ్రవాదుల కదలికలు గురించి డిజిటల్ పాదముద్రలు, కమ్యూనికేషన్ మార్గాలను దర్యాప్తు సంస్థ విశ్లేషిస్తోంది. ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపయోగించడం వల్ల ట్రాకింగ్ కష్టతరంగా మారింది. ప్రధానంగా స్థానికుల మద్దతుతోనే ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లుగా గుర్తించారు. ప్రస్తుతం స్థానికులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాదులు చెలరేగిపోయారు. 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. స్త్రీలను, పిల్లలను వదిలిపెట్టి భర్తలను చంపేశారు. పదుల కొద్ది గాయపడ్డారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొత్తానికి పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడంతో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# మాదకద్రవ్యాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

## ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. అందులో బాగంగా ఈరోజు జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ గారు సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లిఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరంలిమేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ




శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రత కు అందరూ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి.. డిప్యూటీ కమిషనర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం మెప్మా ఆద్వర్యంలో



ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీ , మేడిపల్లి సెంటర్ లలో సామాజిక , ప్రజా మరుగుదొడ్లు పరిశీలించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రం చేయడంతో పాటు శ్రీ జ్యోతి , శ్రీ సరస్వతి , వెన్నెల మహిళా సమాఖ్య లు , రామగుండం పట్టణ సమాఖ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ కమ్యూనిటి హాల్ , ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లో ని మహిళా భవన్ లో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు , తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి అందించడం , ప్లాస్టిక్ నిషేధం , కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , దోమల నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలను వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ,మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ శ్వేత, ఆర్ పి లు , ఓ బి లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 23 అక్షరం న్యూస్:**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయం) పథకానికి సంబంధించి లబ్ధిదారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన కార్యక్రమం సోమవారం రత్నాపూర్, ఆదివారంపేట, సుందిళ్ల గ్రామాల రైతు వేదికలలో నిర్వహించగా, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు ఉత్సాహంగా వీక్షించారు. ఈ కార్యక్రమానికి రత్నాపూర్ రైతు వేదిక వద్ద జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఇది రైతుల సంక్షేమానికి ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, మండల వ్యవసాయ అధికారి చిందం.శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారులు అరవింద్, నవీన్, మౌనిక, గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 24:**
ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎస్ఐ, ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ నాయక లు మంగళవారం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవక మార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత ప్రమానాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని, రక్షిత మంచి నీరు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఉదయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్య, శివకృష్ణ, అరుణ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణలో భాగం కావాలి

### ..ఆర్ఎంపీలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**పెద్దపల్లి టౌన్ జూన్ 24 అక్షరం న్యూస్**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని గ్రామీణ ప్రథమ చికిత్స (ఆర్ ఎం పి) కేంద్ర నిర్వాహకులకు సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స అందించడం ఒక సేవ లాంటిది అని, అయితే స్థాయికి మించి చికిత్సలు చేయవద్దు అని అన్నారు. ఇంజక్షన్, ఐ.వి. ఫ్లూయిడ్స్ పెట్టవద్దు అని అన్నారు. టైఫాయిడ్, జాండిస్, డయేరియా, డెంగ్యూ జ్వరం కేసులను గుర్తిస్తే వైద్య శాఖ కు తెలియ జేయాలి అని అన్నారు. వాటి నివారణ చర్యలు వెంటనే తీసుకుంటా మని అన్నారు. ఈ కేసులను ఆ ఏరియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పంపాలి. వారికి చికిత్స అందించి అవసరమైన వారిని అన్ని వసతులు కలిగిన జనరల్ ఆసుపత్రి, రామగుండం కు పంపిస్తాం అని అన్నారు. ఉచితంగా వైద్యం పొందవచ్చు అని అన్నారు. ఇచ్చట ప్లేట్ లెట్స్ సెపరేటు చేసే యంత్రాలు, రక్తనిది కేంద్రం, స్పెషలిస్ట్ డాక్టర్ లు అందుబాటులో ఉన్నారు అని అన్నారు. గర్భ స్రావం కొరకు ఆర్.యం.పి. లు టాబ్లెట్స్ ఎవరికి ఇవ్వవద్దు, ఈ మందులు గైనకాలజిస్ట్ పర్యవేక్షణలోనే ఈ మందులు వాడాలి, అపుడే సురక్షితం అని అన్నారు లేకుంటే రక్త స్రావం జరిగి, ప్రాణాపాయం జరగవచ్చును అని అన్నారు. అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలు – సుల్తానాబాద్, మంథని, జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి మరియు జనరల్ ఆసుపత్రి, రామగుండం లలో 12 వారాల వరకు గర్భ స్రావాలు ఉచితంగా చేస్తారని అని అన్నారు. చిన్న పిల్లలకు ఎటువంటి చికిత్స చేయకూడదు నీళ్ళ విరేచనాలు అయినప్పుడు ఓ.ఆర్.యస్. త్రాగించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా పిడియాట్రిక్ డాక్టర్ దగ్గరకు పంపాలి అని అన్నారు. బయో వ్యర్థాలను మున్సిపాలిటి లేదా గ్రామ పంచాయతి సిబ్బంది తీసుకెళ్ళే చెత్తలో వేయకూడదు అని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి.

## వికసిత్ భారత్ రచ్చబండ అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
భారతీయ జనతా పార్టీ జనగామ మండలం ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ నేత్రుత్వంలో11సంవత్సరాల మోడీ పాలన పై వికసిత్ భారత్ రచ్చబండ అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 11సంవత్సరాలుగా దేశంలో 11కోట్లకు పైగాగరీబ్ కళ్యాణ్ యోజన పతకం ద్వారా ఉచితరేషన్ ను పంపిణి చేస్తున్న ఘనత మోడీది అని, మన రామగుండంలో రామగుండం ఫర్టిలైజర్ లో ప్రారంభించి తెలంగాణ లో ఎరువుల కొరత తీర్చారని, నారిశక్తితో 33%మహిళలకు రిజర్వేషన్ కల్పించిందని, మధ్య తరగతి కుటుంబాలకు 12.75లక్షల వరకు ఆదాయాపన్ను మినహాయించిందని, ముద్రయోజనతో చిరు వ్యాపారులకు చేయూత అందించిందని, ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేయడమే లక్ష్యంగా మన సైనిక సామర్థ్యాలు పెంచారాని అన్నారు. దేశ అంతర్గత రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్థిక వృద్ధి జరగాలని జాతీయ రహదారుల నిర్మాణం చేయడం జరిగింది దాని ద్వారా ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ దేశాహితం కోసం పని చేస్తున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని వారిని ఆదర్శంగా తీసుకోని ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమానికి జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షత వహించగా రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ కోమల మహేష్, ముస్కుల భాస్కర్ రెడ్డి,మండలాల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, అపర్ణ,సిలివెరీ అంజి, ఒనకర్ భరత్ కళ్లేపల్లి శ్రీనివాస్, మాదారబోయిన రాకేష్, ఆకాష్ గౌడ్, కురుమూల సంజీవ్ పల్లె రాజయ్య, పల్లె లింగయ్య, మేకల శ్రీనివాస్ కళ్లేపల్లి తిరుపతి, మరియా, సుశీల, సుమిత్ర, కిష్టమ్మా, స్వాతి, సుజాత, నవీన్, రఘు, దిక్షిత్, తరుణ్, దిలీప్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 24:**
మండల కేంద్రంలోని బస్ స్టేషన్ సమీపంలో సర్వీస్ రోడ్డుపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన చిట్యాల సంపత్, అతని కుమారుడు. బామ్మర్ది మహేష్ ముగ్గురు మోటారు సైకిల్ పై గబ్బెట నుండి రఘునాథపల్లికి వస్తున్న క్రమంలో బస్ స్టేషన్ ను%శీ%డి రాంగ్ రూట్లో వెళ్తున్న బొలెరో వాహనం వెహికిల్ అండర్ పాస్ వద్ద



అతివేగంగా మోటారు సైకిల్ ను ఢీ–కొంది. ప టనలో మోటారు సైకిల్ నడుపుతున్న మహేష్ కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన మహేష్ ను 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికడదాం..

### విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడుదాం...వైరా ఏసిపి రెహమాన్




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /వైరా (అక్షరంన్యూస్)**
సమాజంలో విచ్చలవిడిగా వాడుతున్న మాదక ద్రవ్యాలు మరియు డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడానికి మనమంతా కృషి చేయాలని వైరా ఏసిపి రహమాన్ కోరారు. మంగళవారం వైరా పట్నంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి అధ్యక్షతన జరిగిన "డ్రగ్స్ వ్యతిరేక" అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చాలామంది మంచి విద్యార్థులు చెడుసావాసాలు బట్టి తెలిసి తెలియని వయసులో స్నేహితుల ప్రోత్బలంతో గంజాయి, డ్రగ్స్, జరద ,పాన్ పరాగ్ మొదలైన వాటికి అలవాటు పడుతున్నారని ,దీనివలన అనారోగ్య సమస్యలు వస్తాయని, క్రమంగా లివర్ , గుండె చెడిపోతుందని మానసిక అశాంతి గురవుతారని ,కుటుంబంలో కూడా అనేక రకాల దుష్పరిమానాల సంభవిస్తాయని సమాజంలో అశాంతికి కారణం అవుతాయని, దీనివల్ల సమాజంలో హింస కార్యక్రమాల కారణమవుతాయని తెలిపారు. దీని నరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు. 1098 ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ సమాచారాన్ని ఎవరికీ తెలియకుండా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పి రామారావు మరియు ఎన్ఎస్ఎస్పిఓ బండి ఈశ్వర్ ,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం వెంకట ముత్యం పాడిన పాట విద్యార్థులను ఆలోచింపజేసింది..

## రైతులు లేని రైతు భరోసా సంబరాలు

### వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంమే కారణం



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 24:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా సంబరాలకు రైతులు కరువైన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. రైతు వేదికలో భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు భరోసా సంబరాల వీడియో కాన్ఫరెన్స్ కు రైతులు కరువయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ కు కాంగ్రెస్ నాయకులు, అధికారుల . ఐకేపీ సిబ్బంది, తప్ప రైతు భరోసా పొందిన రైతులు హాజరుకాకపోవడం విశేషం. దీనికి తోడు రైతు వేదిక భవనంలో ఈ నెల 16న సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం అనే పాత ఫ్లెక్సీనే ఏర్పాటు చేశారు తప్ప రైతు భరోసా సంబరాలు అనే ప్లెక్సీని ఏర్పాటు చేయకపోవడంలో వ్యవసాయ శాఖ సిబ్బంది డొల్లతనం స్పష్టంగా కనిపించడం మరో విశేషం, రైతు సంబరాలకు రైతులు అధిక సంఖ్యలో హాజరైటట్లు అటు వ్యవసాయ అధికారులు, ఇటు అధికార పార్టీ నాయకులు శ్రద్ధ చూపించకపోవడం చర్చ నీయాంశంగా మారింది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ బామమియా. తోటకూరి రమేష్, పర్శ సిద్ధేశ్, బంద కుమార్, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్, మహమ్మద్ షబ్బీర్ మియా,మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పది ఏళ్లలో పేదలకు అందని ఆహారభద్రత కార్డులు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేశాం.. ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయని ప్రభుత్వం బిఆర్ఎస్

## పేద ప్రజలను బిఆర్ఎస్ దగా చేసింది

## కాంగ్రెస్ సర్కారు పేదల పక్షపాతి

## రైతన్నల మొహంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ జూన్ 24 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు రైతులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో దోచుకోవడానికి సరిపోయింది తప్ప ప్రజలకు మేలు చేయాలని ఏ రోజు ఆలోచించలేదని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్.కే గార్డెన్స్ లో పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహసీల్దార్ మరియు స్థానిక నాయకులతో పంపిణీ చేశారు ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు గత బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు రేవంత్ సర్కార్ విద్యా మరియు వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళామణులకు మేలు చేస్తున్నామని పెద్దపల్లి చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకోవడం జరిగిందని త్వరలో బస్సు డిపో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొహంలో చిరునవ్వు చూడటమే మా ధ్యేయం అని అన్నారు రైతులు పండించిన పంటలో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిందని బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘనియంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు కోరారు%-%,రాయితీ చెక్కులను చేశారు ఎమ్మెల్యే విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పెద్దపల్లి జిల్లా సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయుతగా ఆర్థిక పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీను ఏడుగురు



మంది లబ్ధిదారులకు రూ.3,37,000 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి నూగుల్ల మల్లయ్య సయ్యద్ మాసర్త్,బండారు రామూర్తి, అరె సంతోష్ కదర్ల శ్రీనివాస్ సింగల్ విండో చెర్మన్ నర్సింహా రెడ్డి సంపత్ కట్కూరి సుధాకర్ రెడ్డి, ఏడల్లి శంకర్, కలబోయిన మహేందర్ అంజన్ రావు బొడ్డుపల్లి శ్రీనివాస్ దొడ్డుపల్లి జగదీష్ తూముల సుభాష్ గుజ్జుల కుమార్ పుదరి మహేందర్ కరెంగుల రమేష్ గన్నమనేని తిరుపతి రావు అరుకటి సంతోష్ ముత్యాల నరేష్ జెడల రాజు సింగిల్ విండో డైరెక్టర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ జూన్ 24 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు మెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో పాత టైర్లు డబ్బులు కొబ్బరి బొండాలు కులార్ డబ్బులు ఉండకుండా చూసుకోవాలి అని అవి ఉన్నట్లయితే అందులో వర్షపునీరు నిల్వవుండి నీరుపై దోమలు గుడ్లు పెట్టె అవకాశం ఉంటుంది అని అన్నారు దోమల వల్ల మలేరియా డెంగ్యూ వంటి విషజ్వరాలు సోకి వ్యాధుల బారిన పడతారని అన్నారు అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్ ఆర్పీ ఏఎన్ఎం ఆశ వర్కర్ అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు వార్డు ప్రజలు సహకరించాలని అన్నారు కూరగాయల మార్కెట్ యజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మటన్ చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై మురికాలువల్లో వేయకుండా తడి పొడి చెత్త గా వేరు చేసి మా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ పీహెచ్సి రాగినెడు డాక్టర్ మమత పీహెచ్సి రాఘవపూర్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ వాణిశ్రీ వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు భరోసా వారోత్సవాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రైతు భరోసా పండగ కార్యక్రమాల్లో భాగంగా సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్టిపిసి మేడిపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆలకించారు. రామగుండం వ్యవసాయ అధికారులు ఇందుకోసం ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 9 రోజులలో 9 లక్షల కోట్లు వానాకాలం పంటకు రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 లక్షల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో వేయడం జరిగింది అని రైతు నేస్తం కార్యక్రమం ద్వారా తెలంగాణలో ఏర్పాటు చేసిన 1631 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తున రైతు లను ఉద్దేశించి రైతులకు రైతు భరోసా , పంట రుణమాఫీ , అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతు లకు పంట నష్ట పరిహారం ఇవ్వడం జరిగింది,సన్న వడ్ల కు బోనస్ క్వింటాలుకు రూపాయలు 500 ఇవ్వడం జరుగుతుంది. అని తెలుపడం జరిగింది. శ్రీరామ ,తుమిడిహెట్టి ,సమ్మక సారక్క నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణ నీ రతనాల తెలంగాణ చేయాలి. వ్యవసాయనీ పండగ చేయాలి రైతులను రాజులను చేయాలి అని ప్రజా ప్రభుత్వం ధ్యేయం అని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం ను మేడిపల్లి రైతు వేదిక నందు రామగుండం మండలం సంబంధించిన గ్రామాల నుంచి రైతులు హాజరు యిట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్ ,వ్యవసాయ విస్తరణ అధికారి కె శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

# మంథని ఎస్బిఐ ఎడిబి బ్యాంకులో 70 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు

## ..... రక్తదాన శిబిరం

**పెద్దపల్లి రూరల్ జూన్ 24 అక్షరం న్యూస్**




మంథని పట్టణంలో ఎస్బిఐ ఎడిబి బ్యాంకు ఏర్పాటు జరిగి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భ ంగా వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్ మంతిని బ్యాంక్ మేనేజర్ హెచ్ ఆర్ విజయ రావు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె మోదీ ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలవాలి

### దేశ కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పారిశ్రామిక సదస్సు జరిగింది. జూలై 9న జరగబోయే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మె నేపథ్యంలో, ఆర్ఎఫ్సీఎల్ సంస్థ అధికారులకు సమ్మెనోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్సీఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ నాయకత్వం వహించారు. కార్యక్రమానికి హాజరైన భారత కార్మిక సంఘం (ఐఎన్టీయూసీ) జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్, కేంద్ర కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, సర్వోదయ కార్మిక సంఘం (టీయూసీఐ) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, స్వతంత్ర కార్మిక సంఘం (ఐఎఫ్టీయూ) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్, అన్నదమ్ముల ఐక్య కార్మిక సంఘం (ఏఐఎఫ్టీయూ) రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు తాటి రత్నకుమార్. ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ –భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తున్నది. కార్మిక వర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న న్యాయమైన హక్కులను, చట్టాలను రద్దు చేయడమే కాకుండా, భారత రాజ్యాంగ విలువలను నీరుగారుస్తున్న ఈ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు లాక్కెళ్తూ, మతరాజకీయాల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో నాలుగు కార్మిక చట్టాలను (లేబర్ కోడ్లు) రద్దు చేయాలన్న డిమాండ్‌తో జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే సమ్మెను అన్ని రంగాల కార్మికులు, సంఘాల నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సిపిఐ నగర కార్యదర్శిగా కనకరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రామగుండం నగర కార్యదర్శిగా కే కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక భాస్కరరావు భవన్లో ఏర్పాటుచేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం కామ్రేడ్ కె కనకరాజ్ నగర కార్యదర్శి గా ఎన్నికైనట్లు ప్రకటించారు. కామ్రేడ్ కనకరాజ్ సిపిఐ లోమొదటి నుండి కూడా సిపిఐ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. 1982లో బాల సంఘంలో చేరారు. అనంతరం 1985నుండి ప్రజా నాట్యమండలి కళాకారునిగా గుర్తింపు పొందారు ఆ తర్వాత 1986 నుండి 89 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సభ్యునిగా,గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కళాశాలలో సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టారు. అదేవిధంగా అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్లో అదనపు తరగతి గదులు నిర్మించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేయగా ప్రభుత్వం దిగివచ్చి 9 గదుల నిర్మాణం చేపట్టింది. ఇది ఏఐఎస్ఎఫ్ సాధించిన ఫలితం. అలాగే 1992లో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై 2001 వరకు కొనసాగారు. ఆ సమయంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పలుమార్లు అరెస్టు కూడా కావడం జరిగింది. ఆ తర్వాత 2001 నుండి 2004 వరకు సిపిఐ జవహర్ నగర్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత 2004లో సిపిఐ రామగుండం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అలాగే 2011 నుండి 2015 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యునిగా కొనసాగారు ఆ తర్వాత 2015 లో 2021లోమరియు 2022లో నగర కార్యదర్శిగా ఎన్నికై ఇప్పటివరకు కొనసాగారు. ప్రస్తుతం నగర కార్యదర్శిగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి.

## తన మార్కెట్ ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూ స్**

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా గోదావరిఖని చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి%జూ% లిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయలి లికార్యదర్శి గుజ్జులలి లిసత్యనారాయణ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లాలి లినాయకులు ఐ. కృష్ణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్. ట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు.




అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుంద నిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు ఎన్ నరసయ్య, తోకల రమేష్, ఈ నరేష్, గొల్లపల్లి చంద్రయ్య గూడూరు వైకుంఠం ఐ రాజేశం, మల్యాల దుర్గయ్య, కలవల రాయమల్లు, పుల్లూరి నాగభూషణం, దాముక లచ్చన్న, బుషిపాక దేవయ్య, బొట్టు రవికుమార్, జి.తిరుపతి,మల్లేష్,పీర్ మహమ్మద్, అంజయ్య ,శ్యాం, డి.తిరుపతి రంగయ్య పరుశరాములు. పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని అధికారులు!?

## –ఆఫీస్ ల ముందు పడిగాడ్పులు కాస్తున్న ప్రజలు.పట్టించుకోని ఉన్నతాధికారులు.

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 24(అక్షరం న్యూస్)**

అధికారులు నిర్ణీత సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం 11 అవుతున్న ప్రభుత్వ కార్యాలయానికి రాని సంఘటన మంగళవారం ఉదయం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా కార్యాలయంలో చోటుచేసుకుంది. ఉదయం 11 అవుతున్న మెప్మా కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. అధికారుల కోసం గ్రూపుకు సంబంధించిన సభ్యులు ఆఫీసుల ముందు కూర్చుని పడిగాడ్పులు కాస్తున్నారు. అధికారులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో తెలియడంలేదని గ్రూప్ సభ్యులు వాపోతున్నారు. రెండు, మూడు రోజుల నుండి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న కనీసం అధికారులు ఆఫీస్ కి వస్తున్నారా, లేరా అనే సమాచారనివ్వడాని కూడా సిబ్బంది లేరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గోదావరి, కృష్ణ నది జలాల వినియోగంపై అసెంబ్లీ వేదికగా చర్చ

**.... సీఎం రేవంత్ రెడ్డి**

**18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం**

**లిరైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -24 అక్షరం న్యూస్**

గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు. లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.



ద ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం మిర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ నగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్దతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. లిలిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ



చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. లిలివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి.. బస్సు సౌకర్యం కల్పించండి..

**ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ కిఁటిజి జె ఎల్ ఏబి475 విన్నపం..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /వైరా (అక్షరంన్యూస్)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం మరియు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ,ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దురిశెట్టి అనుదీప్, ఐఏఎస్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్‌బి 475 రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ వినోద్ బాబు తెలిపారు . ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ దురిశెట్టి అనుదీప్, ఐఏఎస్ ని ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 రాష్ట్ర మరియు జిల్లా కమిటీ తరపున మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్లో వసతి సౌకర్యం లేకపోవడం వల్ల మరియు గ్రామాలనుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రవాణా సదుపాయాలు లేకపోవటం వల్ల చాలామంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరలేకపోతున్నారని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు పెంచడానికి వెంటనే హాస్టల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రావడానికి దూర ప్రాంత విద్యార్థులకు ఆర్టీ బస్సుల సౌకర్యం కల్పించాలని వివరించారు. ఈ సమస్యలపై విజ్ఞప్తి చేయగా, వారు సానుకూలంగా స్పందించి ,త్వరలో ఈ విషయంపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తోపాటు,రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా వినోద్ బాబు, రాష్ట్ర ,జిల్లా నాయకులు కల్లూరు భాస్కర్, బండి ఈశ్వర్ రావు, సిహెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా యుద్ధ చర్యలను ఖండించండి......

**ఇరాన్ పై అమెరికా దాడులను ఖండించండి...**

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం జాజిరి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ, ఇరాన్ పై సామ్రాజ్యవాద అమెరికా చేసిన బాంబు దాడులను ఖండించాలని, ప్రజల్లో ప్రజాతంత్ర వాదులు, ప్రపంచశాంతి కోరుకునేవారు, అంతర్జాతీయ చట్టాలను బేకరీ చేసి, ఇరాన్ సార్వభౌమ అధికరణ దెబ్బతీసేలా అమెరికా ఈ దాడులను పాల్పడుతుందని, ఇరాన్ అణు ఆయుధాలను తయారు చేస్తుందనటానికి ఎట్టి ఆధారాలు లేవని, అంతర్జాతీయ శక్తి సంస్థ అమెరికా ఇంటెలిజెన్సీ సంస్థ వెల్లడించిందని, అయినా అను వాయిదాలు తయారు చేస్తున్న నెపంతో ఇరాన్ పై దాడికి పోనుకోవటం ఉద్రిక్తను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్న అమెరికా ఆగడాలను తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అయినాల రామలింగేశ్వర రావు, కొలిక్కి పోగు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

## ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన జిల్లా డైరెక్టర్‌లు



**సుల్తానాబాద్ (పెద్దపెల్లి జిల్లా) జూన్ 24, అక్షరం న్యూస్.**

జిల్లాలోనీ మత్స్య కార్మికుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని, జిల్లా డైరెక్టర్ లు ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసి విన్నవించుకున్నారు. జిల్లా కేంద్రంలో మత్స్య కార్మికులకు గత ప్రభుత్వం హయాంలో భవనం నిర్మాణానికి భూమి కేటాయించడం జరిగిందని, దాన్ని వెంటనే జిల్లా మత్స్య కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, సొసైటీ సభ్యత్వాల విషయంలో, అధికారులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చేప పిల్లలు బదులుగా నగదు రూపాయలను బ్యాంకు ఖాతాలో జమ చేయవలసిందిగా ఎమ్మెల్యే ను కోరారు. మత్స్యకారుల సంఘం జిల్లా డైరెక్టర్ ల సమస్య లపై ఎమ్మెల్యే స్పందించి సంభందిత అధికారులకు ఫోన్ ద్వారా చర్చించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు పెద్దపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ లు, ఐలవేణి వీరస్వామి, సీట్ల శ్రీనివాస్. శ్రీకాంత్. పొలవేని మొండయ్య, పిట్టల రవి, ఓదెల మాజీ వైస్ ఎంపీపీ, పిట్టల రవికుమార్, మాజీ ఎం.పీ.పీ.లు మత్స్యకారులు చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమేం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 24 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం అల్గునూరు చౌరస్తా వద్ద ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ డివిజనల్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ ఆద్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాణసంచా పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్ మాట్లాడుతూ.... దాదాపు 1కోటి 49లక్షల 39వేల 111ఎకరాలకు తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం రిలీజ్ చేసిందని అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా రైతును ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గత ప్రభుత్వంలో ఏకకాలంలో ఇంతపెద్ద మొత్తంలో రైతులకు విడుదల చేసిన సందర్భమే లేకపోగా కేసిఆర్ వరేసుకుంటే ఉరే అన్నాదని కానీ నేడు కాంగ్రెస్ విడుదల చేసిన రైతు భరోసాతో రైతు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందన్నారు.భవిష్యత్తులో రైతును రాజును చేసే దిశగా రైతాంగానికి పథకాలు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ కార్యకర్తలందరం కాంగ్రెస్ పార్టీకీ అండగా ఉండీ ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేస్తామంటూ రైతుల ఖాతాలో రైతు భరోసా జమచేసినందుకు తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ మాట్లాడుతూ.... రైతు భరోసా వేయకపోతే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఇప్పుడేమో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే రైతు భరోసా విడుదల చేసిందంటూ రాజకీయ పబ్బం గడుపుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయే కానీ ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి పక్షాలు వ్యవహరించలేదని ఆరోపించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్,కొత్త తిరుపతి రెడ్డి,చింతల లక్ష్మారెడ్డి,గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం,మామిడి అనిల్ కుమార్,ముంజ శ్రీకాంత్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఏమి చేశారని సంబరాలు...!

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**కరీంనగర్, మానకొండూర్ జూన్ 24,(అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మండలాద్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో రెండు సార్లు ఎగ్గొట్టిందే కాక మూడో సారికి రైతుబంధు విడుదల చేసి రైతు బందును కొత్తగ కాంగ్రెస్సే ప్రవేశపెట్టినట్లు పటాకలు పేల్చుకోడానికి సిగ్గుండాలని, సకాలంలో వర్షాలు లేక ప్రభుత్వ నుండి సాయం అందక ఇబ్బందులు పడుతుంటే రైతులకు ఏదివ్వక సంబరాలు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు.కాళేశ్వరాన్ని ఎండబెట్టి రైతులకు నీళ్ళివ్వని రైతు వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ఈ దఫా రైతు బందు విడుదల చేశాడంటూ రైతులే మాట్లాడుకుంటున్నారని సంబరాలు చేసుకుంటుంది కాంగ్రెస్ నాయకులేగని రైతులెవ్వరు సంబరాలు చేసుకోవడంలేదని రైతులపై ప్రేమే ఉంటే రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు.100రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి 18నెలలుగా హామీలను నెరవేర్చకపోవడంతో ఇళ్ళులేని నిరుపేదల కల కలగానే మిగిలిందని,ప్రజా పాలన ద్వారా 48వేల మంది ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి డబ్బులున్న వాళ్ళనే అర్హులుగా ఎంపిక చేసిందని, ప్రభుత్వం ఇండ్లను కేటాయించడం లేదని కిరాణా సరుకులు కొన్నట్లుగా డబ్బులున్న ప్రజలే కమిటీ ద్వారా కొంటున్నారని ఆరోపించారు.బెజ్జంకి గుండారంలో 28మంది ఎస్సీలు దరఖాస్తు చేసుకుంటే ఒక్కరికీ ఇళ్ళురాలేదని కాంగ్రెస్ కార్యకర్తల ఒత్తిడి తట్టుకోలేక ఇబ్బందులకు గురౌతున్నామని అధికారులే తనకు చెప్పారని ప్రజలు ఈ విషయాన్ని గ్రహిస్తున్నారన్నారు.గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన ఇండ్లకు సంబంధించి బిల్లు కోసం ఎదురుచూస్తున్న వాళ్ళను పరిగణలోకే తీసుకోలేదని కాంగ్రెస్ పార్టీ ఓ నాయకుడు బిఆర్ఎస్ ఇచ్చిన డబుల్ బెడ్ రూంలో ఉంటూ ఇయ్యాల ఇందిరమ్మ ఇంటిని కూడా కేటాయించుకున్నాడని దీనిపై పక్కా సాక్ష్యాలున్నాయని ఊటూరు ఇసుక క్వారీపై ఉన్న ప్రేమ ప్రజలపై ఎందుకు లేదని ప్రశ్నించారు.పోలీసులును వెంటబెట్టుకొని ప్రజలకు చెక్కులు పంచడం చూస్తే ఎమ్మెల్యే పాలనా, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నరో అర్థమౌతుందని ఎద్దేవా చేశారు.నియోజకవర్గ కేంద్రంలో ఎంతమంది అర్హులకు ఇండ్లిచ్చినవో చెప్పే ధైర్యం ఎమ్మెల్యేకు ఉందా అంటూ



ప్రశ్నించారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు కేటాయించే వరకు ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేకుండా పేదల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని దీనికోసం ఈనెల 26తేదిన ఉదయం 10గంటల నుండి మానకొండూర్ జాతీయ రహదారిపై ఇండ్లురాని లబ్ధిదారులతో కలిసి మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అర్హులందరూ ధర్నాకు తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,నర్సయ్య,మల్లయ్య, ప్రభాకర్,పాశం అశోక్,సుదగోని సదయ్య గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్తత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

## నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి...

## కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలి....

## సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్......




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సిఐటియు తల్లాడ మండల కమిటీ మరియు వివిధ రంగాల బాధ్యుల జనరల్ బాడీ సమావేశం, షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది. 2014 సంవత్సరం నుండి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు వేగవంతంగా అమలు చేస్తుంది. పెట్టుబడుదారులు కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభార్జన కోసం కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకే ఈ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది. ఇందులో ప్రధానమైన పారిశ్రామిక సంబంధాల కోడ్ 20 20 వలన 74 శాతం పారిశ్రామిక కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం యాజమాన్యాలు కార్మికులతో చర్చించి సర్వీస్ కండిషన్స్ నిర్ణయించే అవకాశాన్ని కోల్పోతారని, మరియు నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు కార్మికులకు స్వేచ్ఛల పై ఆంక్షలు విధిస్తారని, కొన్ని రంగాలకు ప్రత్యేకంగా అమలు చేస్తున్న సాంఘిక సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని, వీటివల్ల కార్మికులకు అనేక ఇబ్బందులకు గురవుతారని, వేతనాల చెల్లింపు చట్టాన్ని పూర్తిగా సవరణ చేశారని, దీనివలన కనీస వేతనం అమలు జరగదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ప్రతినెల ఇవ్వాలని, పాత ఫంక్షన్ పథకాన్ని పునరుద్ధరణ చేయాలి, ఎన్ పి ఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలి. ధరల పెరుగుదలను నియంత్రణ చేసి, ఆహారం,మందులు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, మరియు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జీఎస్టి తొలగించాలని, ఈ డిమాండ్స్ సాధన కోసం జూలై 9న కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది కార్మిక రంగం మొత్తం సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, బాటిలింగ్ యూనిట్ నాయకులు గుడిపల్లి కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి చెర లింగయ్య, నాగరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు %౦%శ్రీహరి, యాకోబు, ఎల్లారావు, హమాలీ యూనియన్ ధనకొండ నరసింహారావు, జోయలు పోయిన హనుమంతరావు, పుప్పాల వెంకటేశ్వర్లు, ఎస్కే జానీ, టాక్సీ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా రైతులకు రైతు భరోసాపండుగ హర్షం వ్యక్తం చేసిన తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను గత సోమ వారం నుంచి అకౌంట్లలో జమ చేస్తోంది. ఇవాళ ఏకంగా 15 ఎకరాల వరకూ ఉన్న రైతులకు డబ్బు జమ చేసింది. అందువల్ల 15 ఎకరాలు ఉన్న రైతులకు.. ఎకరానికి 6వేల చొప్పున మొత్తం రూ.90,000ను అకౌంట్లలో జమ చేసింది. ఇందుకోసం రూ.513 కోట్లను ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ఇలా ఇప్పటివరకూ రూ.8,284 కోట్లను, 67.01 లక్షల మంది రైతుల అకౌంట్లలో జమ అయ్యాయి.ఈ నెల 24తో రైతు భరోసా డబ్బులను అందరు రైతుల అకౌంట్లలో జమ చెయ్యాలనేది



కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకున్న టార్గెట్....ఆ ప్రకారమే.. ప్రతి రోజూ రైతులకు భరోసా నగదు జమచేస్తూ వస్తున్నారు. గత సోమవారం ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రారంభించినప్పుడు ముందుగా 1, 2 ఎకరాలు ఉన్న రైతులకు డబ్బును జమ చేశారు. ఆ తర్వాత క్రమంగా ఎకరాలను పెంచుతూ వచ్చారు. అందువల్ల రోజురోజుకూ పథకం ద్వారా లబ్ది పొందుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. 3 ఎకరాలు, 4 ఎకరాలు, 5 ఎకరాలు.. ఇలా 9 ఎకరాలు ఉన్న రైతుల అకౌంట్లలో.. శనివారం నాటికి డబ్బు జమ చేశారు

## క్రాప్ బుకింగ్ ఆన్లైన్ కానీ సాగు భూములు పంట కాలువలు, రహదారులు క్రింద ప్రభుత్వం సేకరణ చెసిన..

### సర్వే నెంబర్ లో మిగిలిన భూములు కు రైతు భరోసా అందించాలి...




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా:– రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తు 9 రోజుల్లో, 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేయడం సంతోషం కానీ సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు భరోసా జమ కాలేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సాంకేతిక కారణాల వల్ల రైతులకు రైతు భరోసా జమ కానీ విషయం పై జిల్లా వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం తీసుకువచ్చారు, సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కోసం భూ సేకరణ చేసిన భూములు సర్వే నెంబర్లను రైతు భరోసా జాబితాలో నుంచి మినహాయించారు అని అన్నారు, గత సీజన్లో క్రాప్ బుకింగ్ ఆన్లైన్ కానీ సాగు భూములు కూడా రైతు భరోసా ఆగిపోయింది అని , పశుగ్రాసం కోసం పాడి పరిశ్రమ రైతులు భూములు గడ్డి కోసం ఉంచిన రైతులు కూడా రైతు భరోసా అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు



**సుల్తానాబాద్ ( పెద్దపల్లి జిల్లా) జూన్ 24, అక్షరం న్యూస్.**

రైతు భరోసా రైతు ఖాతాల్లో వేసిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ బాబు మాట్లాడుతూ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు 9 రోజుల్లో 9000 కోట్ల రైతు భరోసా నురైతుల ఖాతాల్లో వేసిన సందర్భంగా మండల కేంద్రంలో రైతుల తో పాటు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల సమక్షంలో రైతు సంబరాలను నిర్వహించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఈ క్యాండీల్ని తొక్క తీసే తినాలి!

చాక్లెట్, బిస్కెట్, క్యాండీ... ఇలా ఏదైనా కానీ రుచితోపాటూ రూపంలోనూ కాస్త వెరైటీగా కనిపిస్తేనే పిల్లల్ని మరింత ఆకట్టుకుంటుంది. అది దృష్టిలో పెట్టుకునే తయారీదారులు రకరకాల బొమ్మలతో వచ్చే తినుబండారాల్ని మార్కెట్లోకి తీసుకొస్తుంటారు.ఇక్కడున్న పీలబుల్ గమ్మీ క్యాండీ కూడా అలా తయారైందే. మామిడి, అరటి, ద్రాక్ష పండ్ల రుచులతో ఉండటమే కాదు, అచ్చంగా వాటిని తిన్న అనుభూతిని ఇవ్వడానికే ఇలా సరికొత్తగా ఆయా పండ్లలా పీలబుల్ రూపంలో వచ్చాయి. తొక్కతీసి అరటి పండును ఒలిచినట్టుగా పైనున్న పొరను తొలగించి లోపలున్న గమ్మీని గుటుక్కుమనిపించొచ్చు. పల్చని ఎలాస్టిక్ జెల్తో తయారుచేసిన బయటి పొర తీసిపారేసేదే అయినా దానివల్ల లోపలున్న గమ్మీకి ఎలాంటి ఇబ్బందీ ఉండ దట. పుట్టినరోజులప్పుడు ఈ క్యాండీల్ని పంచారంటే– చూడ్డానికీ, తినడానికీ బుజ్జాయిలకు తమషాగా ఉంటుంది మరి!



## డిజైనర్ కత్తెరలొచ్చాయ్!



గ్రీటింగ్ కార్డులూ, ఫొటోఫ్రేములూ, చార్ట్ పేపర్లూ తయారుచేసేప్పుడు కాగితపు అంచుల్ని అందంగా వంపులు వంపులుగా కత్తిరించాలంటే... పిల్లలకే కాదు, పెద్దలకూ చాలా సమయం పట్టేస్తుంది.అదే క్షణాల్లో కాగితం చుట్టూ డిజైన్ అంచుల్ని తేవాలనుకుంటే మాత్రం ఇక్కడున్న జిగ్జాగ్ పేపర్ షేపర్ సిజర్స్ని వాడితే సరి. మామూలుగా కత్తిరిస్తూనే పేపర్కి రకరకాల డిజైన్లు తేచ్చే యొచ్చు. వేరు వేరు కటింగ్ బ్లేడ్స్తో వీటిల్లో బోలెడన్ని రకాలున్నాయి. అంతేకాదు, ఆకులూ, పువ్వులూ, జంతువులూ, పక్షులూ, పండ్లూ... ఇలా ఎన్నెన్నో ముద్దొచ్చే ఆకారాల్లో కాగితాల్ని అలంకరిం చుకోవ డానికి షేప్ పేపర్ పంచ్ సెట్ కూడా దొరుకుతోంది. ఈ వెరైటీ కత్తెరల్నీ, పంచ్ సెట్నీ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ చేసే పిల్లలకు బహు మతిగా ఇచ్చి చూ డండి... కచ్చి తంగా తమ ఆర్ట్లో ఇంకాస్త సృజనను చూపిస్తారు!

## గోంగూర తింటే.. ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు..! లాభాలు తెలిస్తే



గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్లు ఉన్నాయి.ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది. గోంగూర ఆకుల పేస్ట్ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది.గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే.. హైబీపిని పూర్తిగా కంట్రోల్ చేస్తుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది.గోంగూరలో ఉండే క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. అంతే కాకుండా దీనిని పులిహోరలా చేసుకుని కూడా తినొచ్చు. గోంగూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి.పీరియడ్స్ సమయంలో మహిళలు కాళ్లు లాగడం, నడుం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. నీరసంగా ఉంటారు. ఇలాంటి సమయంలో గోంగూర తినడం వల్ల వారి శరీరానికి శక్తి లభిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గోంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సి.యమ్. పి.ఎఫ్ ఖాతాలు అప్డేట్ చేయండి.

- జి .ఎం కు వినతిపత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /రుద్రంపూర్/ 24 జూన్/ అక్షరం న్యూస్: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయం నందు కార్మిక నాయకులు గూడెల్లి యాకయ్య అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో జిఎం శాలెం రాజు కి కార్మికుల సి.యమ్. పి.ఎఫ్ ఖాతాల పై వి.వి స్టేట్ మెంట్ వివరాలు ఇవ్వాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. మెమోరాండం ద్వారా కాంట్రాక్టు కార్మికుల మూడు సంవత్సరాలకు గాను సీ.ఎం పి.ఎఫ్ పుస్తకాలు అప్డేట్స్ మరియు అందులో ఉన్న తప్పిదాలను సవరించడం మరియు వి.వి స్టేట్మెంట్ ద్వారా త్వరగా వివరాలు అందజేయాలని జి ఎం కు వివరించడం జరిగింది.. దానికి జి.యమ్ షాలెం రాజు స్పందించి ఏటీపీ సెల్ సత్యనారాయణ కి కాల్ చేసి వీరి సమస్యను సాధ్యమైనంతవరకు తొందరగా పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు, సాజిద్, అనిల్ షకీల్, రవి ,సుబ్బారావు, రాజు ,లక్ష్మయ్య మరియు సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్) మంగళవారం నాడు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించిన జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్

## వి.కే ఓ. సి నూతన కమిటీని ప్రకటించిన జనక్ ప్రసాద్.

- మంత్రి పొంగులేటి ఆశీస్సులు తీసుకున్న నూతన కమిటీ సభ్యులు..



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ –

కొత్తగూడెం సింగరేణి వీకే ఓసి ప్రాజెక్టు ఓబి నూతన కమిటీని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం ప్రకటించారు. నూతన కమిటీ ప్రాజెక్టు సెక్రెటరీగా జెట్టి మోహన్, ప్రాజెక్టు అసిస్టెంట్ సెక్రటరీగా బూరుగు సతీష్, జాయింట్ సెక్రటరీగా జోగు ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కసనబోయిన రామ్మూర్తి నియమితులయ్యారు. కమిటీ నియామక పత్రం అందుకున్న సభ్యులు గా రెవెన్యూ, పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లి మంగళవారం సచివాలయంలోని ఆయన చాంబర్లో పొంగులేటి ఆశీర్వాదం తీసుకున్నారు. తమను కమిటీలో నియమించేందుకు, ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, ఆల మురళికి, నాగేందర్ త్రివేది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్, వికాస్ యాదవ్, ఆల్బర్ట్ నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ లకి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న... దశరథ్ నాయక్ కుటుంబ సభ్యులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24/ తల్లాడ (అక్షరంన్యూస్) మంగళవారం. తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి . లంబాడీల ఆరాధ్యదైవం హాతిరం బావ. దర్శనానికి కింది నుండి నడుచుకుంటూ. గోవిందా గోవిందా అంటూ. 7 కిలోమీటర్లు. 3550 మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకున్న. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. మరియు అతని భార్య శిల్ప. కూతురు సింధు ప్రియా. కుమారుడు రామ్ చరణ్ నాయక్. స్వామివారిని దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ . శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి. మరియు లంబాడీల కులదైవమైన. శ్రీశ్రీశ్రీ.హాతిరాం బాప ఆశీస్సులు ఎల్లప్పుడూ. ఉండాలని వారు కోరుకున్నారు.

# వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి...







- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు..
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో లిసీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రిలి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిసి.ఎస్. మాట్లాడుతూలి పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లిలివీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూలి వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

- సీఎం రేవంత్ రెడ్డి
- 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయలు..
- రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి కూసుమంచి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి 70 లక్షలకు పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని, రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రైతులను రుణ విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యత నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసే వారని, నేడు ఆ దోపిడీని తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాలపై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీను సమావేశ పరుస్తారని అన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. లిలిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమం అని, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర, బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లికూసుమంచి రైతు వేదిక నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రైతు వేదిక లోని రైతులనుద్దేశించి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో 3 లక్షల 53 వేల మంది రైతులకు 430 కోట్ల రైతు భరోసా నేటితో పూర్తయిందని, రైతుకు పెట్టుబడి సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా సహాయంతో పాటు వ్యవసాయం లాభసాటిగా జరగాలని అన్ని రకాల మద్దతు ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడైనా రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మండల అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో వానాకాలం దాదాపు 6 లక్షల 7 వేల ఎకరాల పంట సాగు జరుగుతుందని, దీనికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు...పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24/వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన మచ్చ బుజ్జి ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ హాజరైనారు.వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు భరోసా సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రంలో కానీ విని ఎరగని రీతిలో ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు భరోసా కల్పిస్తూ రైతు భరోసా ఎకరానికి 12 వేల చొప్పున రాష్ట్ర మొత్తం ఒక కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు గాను రైతు భరోసా నగదును రైతు ఖాతాల్లో 09 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపినారు... సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీలోనే ప్రజలకు అందుతాయి అవటమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు కళ్ళలాగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదాలను నడుపుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా రైతాంగ మొత్తం ఈ రాష్ట్రంలో ఆనందంగా ఉన్నారని పేద ప్రజలకు ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమాల నిర్వహించుకుంటాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని అన్నారు రాష్ట్రంలో తట్టెడు మట్టి తీయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ పార్టీ సుస్థిరమైన పరిపాలన అందిస్తుంటే ఓర్వలేక కళ్ళు మూసుకొని బూటకపు అబద్ధాలు చెప్తూ వాళ్ళు కాలం గడుపుకుంటున్నారు తస్మా జాగ్రత్త గత ప్రభుత్వంలో మీరు చేసిన తప్పులను ప్రజలకు వివరిస్తూ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాము కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో ఎప్పుడు అధికారంలోనే ఉంటది మీ ఆగడాలను సహించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బీడీకే రత్నం, పాలేటి నరసింహారావు, సిరిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మచ్చ బుజ్జి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, మట్టూరి నాగేశ్వరరావు, మోరంపూడి బాబు, మోరంపూడి మధు, శాఖ అధ్యక్షులు కూరాకుల ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు, మొక్క గోపాలకృష్ణ, సతీష్, అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి హాజరైన నాయకులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, నరవనేని అశోక్, చింతనిప్పు మాధవరావు, పుణ్యపురం గ్రామ శాఖ అధ్యక్షులు నాగనబోయిన కృష్ణ, నారపనేనిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మోదుగు తిరుమలరావు, తోటకూర నాగేశ్వరరావు, లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ కాజా, షేక్ సైదా, రాజీవ్ గాంధీ, సత్తెనపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ

- నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం..
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు.

అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజి యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు,చామకూరి వెంకటనారాయణ, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్,కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం,వాంకుడోత్ దీపక్ నాయక్,విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య,బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్,జగదీశ్,జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం,మహమూద్, భూక్యా సురేష్ నాయక్,కందుల శ్రీనివాస్,కొలికపొంగు రమేష్, పాషా , గాదర్ బాబు, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ,దామా స్వరూప,ఊరుకొండ చంద్రిక,చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం...

- రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న
- మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది , రైతు కష్ట సుఖాలలో పాలుపంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పీటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మంగళవారం నాడు కొండాయిగూడెం రైతు కేంద్రంలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబు రాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకం ను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం , ప్రారంభించడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు, అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన, రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువందల తొంబై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఈ ఓ ఆర్ డి ప్రభాకర్ రెడ్డి, పాటి వెంకటయ్య బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బాదావత్ నాగరాజు, బావ్ సింగ్ దొడ్డ వేణు, ధరావత్ అనురాధ,, శ్రీనివాసరావు శబరి భద్రయ్య, మద్దినేనిరమేష్, వెంకన్న, బండి లక్ష్మీనర్సు, బొమ్మగాని పిచ్చయ్య, ఏఈఓ భాస్కర్ దీపక్, హెచ్ ఓ వేణు మరియు రైతులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అమెరికా అండతో ఇజ్రాయిల్ ఆగడాలు ...

- మానవ హక్కుల ఉల్లంఘన ...
- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 24/ అక్షరం న్యూస్ -:ప్రపంచ పోలీస్, అగ్రరాజ్యం అమెరికా అండ, ఆర్థిక, ఆయుధ చేయూత తో ఇజ్రాయిల్ ఇరాన్, పాలాస్తిన వంటిదేశాలపై దాడులు చేస్తూ, యుద్ధ పీపాస తీర్చుకుంటోందని, మానవ హక్కుల హననానికి పాల్పడుతోందని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇరాన్ పై యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయిల్ అంతర్జాతీయ నియమాలు ఉల్లంఘించిందన్నారు. కొన్నేళ్లగా పాలస్తీన ఆక్రమణకు పాల్పడి, అక్కడి పిల్లలను సైతం హతమారుస్తూ, మానవత్వం మర్చి పోయిందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ కు మద్దతిస్తూ ఇతరులకు నీతులు బోధిస్తుందని ఎద్దేవా చేశారు. అమెరికా వక్ర నీతిని వదిలి, తన మిత్రుడు నేతన్యాహును అదుపులో పెట్టాలని హితవు పలుక్యారు.

## జాతీయ జానియర్ అథ్లెటిక్స్ లో తోలెం శ్రీతేజ కు బంగారు పతకం ..........



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా జూన్ 24 (అక్షరంన్యూస్)

అథ్లెటిక్ ఫెడరేషన్ అఫ్ ఇండియ అద్వర్యం లో ఉత్తరప్రదేశ్ ,ప్రయోగరాజ్ లో జరుగుతున్నా జాతియ జానియర్ (అండర్ 20) ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర నికి ప్రతినిత్యం వహిస్తున్న భద్రాద్రి కొత్తగుడెం జిల్లా కరకగూడెం కు చెందిన తోలెం శ్రీతేజ ,హెప్టాత్లోన్ ఇవెంట్ లో 4750 పాయింట్లు సాధించి జాతియ స్థాయి లో బంగరు పతకం సాధించింది .ఈ సందర్బముగా శ్రీ తేజ ను మరియు అథ్లెటిక్ కోచ్ పి . నాగేందర్ బాబు ను జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి ,జాతియ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహిత నాగపురి రమేశ్ , భద్రాద్రికొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ అభినందించారు .

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ .



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామం నందు ఇటీవల అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది దుండగులు చేతివేళ్లను, ముక్కును ధ్వంసం చేసినారు వారిని వెంటనే కనిపెట్టి శిక్షించాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ జోహార్ అంటూ నినాదాలు ఇచ్చి వారి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కార్యక్రమంలో ఆ గ్రామంలో వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత వర్గాలు పాల్గొని పాలాభిషేకం నిర్వహించి అంబేద్కర్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు....

## తల్లాడలో ఘనంగా రైతు విజయోత్సవ సంబరాలు..

- సీఎం మంత్రుల ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం మల్లవరం గ్రామంలోరైతు వేదిక ప్రాంగణంలో తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ చిత్రపటాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా రైతు సంబరాలను ఘనంగా నిర్వహించి వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎకరాకు ?12,000 ,రైతు భరోసా, 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల రైతులకు ఉచిత కరెంట్ ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,?2 లక్షల రుణమాఫీ ,సబ్సిడీ గ్యాస్ %డ% సన్న బియ్యం ,ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది. అని మన ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్,ఆర్ ఐ లు ఖాజా మొహినిద్దీన్, భాస్కర్ రావు,ఏఈ రాయల ప్రసాద్, పలు శాఖల అధికారులు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, ఎర్రి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను,భూక్య అంజయ్య , పడాల రత్తయ్య మల్లవరం రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం ...!

- మన్నెంలో 'రాహుల్ రేలా
- అడవి బిడ్డలకు కొండంత అండ
- గిరిజన ప్రగతికి కీలక అడుగులు
- పదునైన ప్రణాళికలతో ఫలితాలు
- ఏడాది పాలనలోనే యువ ఐఏఎస్ మార్క్
- రాహుల్ రాకతో ఐటీడీఏ అభివృద్ధి ఉరకలు

(భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి జూన్ 25 తో సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా పిఓ రాహుల్ పాలన సక్సెస్ స్టోరీ )

(భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి జూన్ 25 తో సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా పిఓ రాహుల్ పాలన సక్సెస్ స్టోరీ )

**ఆరడుగుల బుల్లెట్. అభివృద్ధిలో రాకెట్. అఖిల భారత విజ్ఞాన ఖని. తెలుగు కవి.అడవి బిడ్డలకు అండదండ.మన్యమంతా రేలా జెండా. ఆయనే యువ ఐఏఎస్ ఆఫీసర్ 'గిరిజన బాంధవుడు' బి.రాహుల్.సక్సెస్ కు కేరాఫ్. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది కాలంలోనే అద్భుతాలు సృష్టించి...మరో 'అల్లూరి'గా గిరిజనులకు అండగా నిలిచారు**




### రాహుల్ రాకతో మన్యానికి మహర్దశ...

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 24 /అక్షరం న్యూస్ :భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ 2024 జూన్ 25న బాధ్యతలు చేపట్టారు. చూడటానికి వయస్సులో చిన్నవాడైన బహు మేధావి. ప్రతీ పని ప్రణాళికలతోనే ముందడుగు వేశారు.తత్ఫలితంగా సత్ఫలితాలు సాధించారు. మన్యానికి రాహుల్ రాక ఏజెన్సీకి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు

### విద్యా ప్రగతికి విశేషంగా కృషి

గిరిజన ప్రగతి విద్యతోనే సాధ్యమవుతుందని విశ్వసించారు. అందుకే తన ఏడాది పాలనలో విద్య పైన ప్రధాన దృష్టి సాధించారు. విద్యాభివృద్ధికి కంకణ బద్ధులై అనేక విప్లవాత్మక విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలో ఇలా దాదాపు 348 విద్యాసంస్థల్లో చదువుతున్న దాదాపు 30,854 మంది బాలబాలికల విద్యా ప్రగతికి తనదైన శైలిలో పావులు కదిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 32 గిరిజన గురుకుల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న దాదాపు 12,897 మంది విద్యార్థినీ, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశల పాటుపడ్డారు. ప్రాథమిక దశలో సరైన పునాది పడితే అది ప్రగతికి దోహదపడుతుందని విశ్వసించిన పిఓ రాహుల్ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఉద్దీపకం వర్క్ బుక్కులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లలకు కష్టంగా ఉండే గణితము, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో నిష్ణాతుల చేత వర్క్ బుక్కులను తయారు చేపించి గిరి బిడ్డలకు పటిష్టమైన విద్యను అందిస్తున్నారు. పిఓ చర్యలతో నేడు గిరి పిల్లలు వేదిక్ మాథ్స్ మరియు ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో దాదాపు 26 స్కూల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం గమనార్హం. టెన్త్ బాల బాలికలకు స్పెషల్ మెనూ, గ్రాఫ్, మ్యాప్ పాయింటింగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మెటల్ స్కేళ్ళు, ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్ తదితర అత్యవసరాలను అందించి టెన్త్ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించటం జరిగింది. దీంతో సత్ఫలితాలు సాధించటం విశేషం. ఐటీడీఏ స్థాయిలో పదవ తరగతి బాల బాలికలకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 2025 నిర్వహించి ప్రత్యేక ప్రోత్సాహం అందించటం జరిగింది. తరచూ విద్యాసంస్థలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆయా విద్యా సంస్థల నిర్వాహకులను అలర్ట్ చేయడం జరిగింది. పాఠశాలల తనిఖీ సందర్భంలో స్వయంగా పిల్లలకు పాఠాలు బోధించి, తగు మెలకువలు చూపించి వారిని ప్రోత్సహించిన సందర్భాలు కోకొల్లలు. విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మరమ్మత్తుల పనులకు ఒక్కో విద్యాసంస్థకు రూ.40 వేల చొప్పున రూ. 6,22,030 నిధులను వెచ్చించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. గిరిజన పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటల్లో రాణించేలా పిఓ రాహుల్ తనదైన శైలిలో చర్యలు తీసుకున్నారు. విద్యాసంస్థల్లో క్రీడా స్థలాలను గుర్తించి పిల్లలకు క్రీడ తర్ఫీద్ ఇప్పించారు. రూ.25 లక్షలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యాసంస్థల్లో అందుబాటులో ఉంచారు. ఉట్నూర్ నందు 2024-25 సంవత్సరంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో భద్రాచలం ఐటిడిఏ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించటం గమనార్హం. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన పెంపొందించేందుకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించి అమలు చేశారు. ఈ ప్రోగ్రాం నచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అన్ని గిరిజన విద్యా సంస్థల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలకు ఉపక్రమించటం పిఓ రాహుల్ సక్సెస్ విద్యాసంస్కరణలకు నిలువుటద్దంగా చెప్పవచ్చు. ఐఐటి, ఎన్ఐటి, ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో సీట్లు సాధించిన గిరిజన పిల్లలకు ఐటీడీఏ తరపున ఆర్థిక సహకారం, లాప్టాప్ లు అందించి తగు ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. క్రీడల్లో మెరుగైన ప్రతిభ చాటిన వారికి కూడా ఆర్థిక సహకారం చేశారు

### ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కృషి

గిరి బిడ్డలకు విద్య అవకాశాలకు పెద్ద పీట వేయటమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పిఓ రాహుల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాధిపెంపొందించుకోవడానికి గిరిజన యువతకు వివిధ ఉద్యోగ,ఉపాధి కోర్సులలో శిక్షణ అందించి వారికి తోడ్పడుతున్నారు. బి.టి.పి.ఎస్, ఐటిసి, జెన్కో ప్రతినిధులతో మాట్లాడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు.డీఎస్సీ,నీట్,పోలీస్,ఎస్ఐ వివిధ గ్రూప్ పరీక్షలకలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిష్ణాతులచే కోచింగ్ ఇప్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గ్రంథాలయానికి 25 లక్షల రూపాయల ఖర్చుతో రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతగానో సౌకర్యంగా మారింది. గిరిజన యువత శిక్షణ కేంద్రంలో కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. ఐటీసీ ప్రదం ద్వారా భద్రాచలంలో పిటీషన్ కోర్సులో 87 మందికి, బూర్గంపహాడ్లో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకు నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇప్పించారు.

### గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకై

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ వైద్యులు ఎప్పుడు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.మందులు, వ్యాక్సిన్లు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారు.పీహెచ్సీ ఆవరణలో గిరిజనులకు ఇబ్బందులు కలగ కుండా సిసి రోడ్లు, ఎమర్జెన్సీ ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు,కొత్త పీహెచ్సీల నిర్మాణం, సిబ్బందిని సర్దుబాటు చేయడం, మారుమూల ప్రాంత పీహెచ్సీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రమాద బీమా పథకాలు అందించడానికి కృషి చేశారు. తల్లి ఆరోగ్యం పోషకాహార కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసూతి సేవలు, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, ఆలన, ఈ సంజీవని, తెలంగాణ డయాగ్నస్టిక్, జాతీయ క్షయ నివారణ, కుష్టు వ్యాధి నిర్మూలన తదితర ప్రభుత్వ కార్యక్రమాలను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో విజయవంతంగా నిర్వహించడంలో తనవంతు పాత్ర పోషించారు

### గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు అభివృద్ధి పనులు

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పిఓ పలు అభివృద్ధి పనులను నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనముల పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 1999 గ్రామపంచాయతీ భవనములు మంజూరు కాగా, రూ. 3980.00 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికే ఇందులో 53 పనులు పూర్తికాగా, మరో 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. మరో 95 పనులు పురోగతిలో ఉన్నవి. గిరిజన భవనముల పథకం కింద 7 గిరిజన భవనములకు రూ. 760.00లక్షలు మంజూరు కాగా వీటిలో ఐదు పనులు పూర్తి కాగా మరో రెండు పనులు పురోగతిలో ఉన్నాయి. గురుకుల పాఠశాల భవనముల పథకముల కింద 12 గురుకుల పాఠశాల భవనములకు రూ. 5520.00 లక్షలు మంజూరైతే ఇందులో ఆరు పనులు పూర్తికాగా మరో ఐదు పనులు పురోగతిలో ఉన్నాయి. మరొకటి ప్రారంభ దశలో ఉంది. ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం కింద 121 బీటీ రోడ్లు మంజూరు కాగా,రూ. 17849.00 లక్షలతో పనులు చేపట్టి 32 పనులు పూర్తి చేశారు. 56 పనులు పురోగతిలో ఉండగా 33 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఏ ఏ పీ సి పథకం కింద 20018 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కోసం రూ. 495.70 లక్షలు మంజూరు గాక పనులు చేపట్టే ప్రారంభించడం జరిగింది. ఇందులో 218 పనులు పూర్తి చేశారు

### గిరిజన మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

ఎం.ఎస్.ఎం.ఈ యూనిట్ మహిళలు వారి యొక్క యూనిట్లు నడిపించుకోవడానికి రూ. 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారు మార్కెటింగ్ సౌకర్యం చేసుకోవడానికి అవకాశాలను కల్పించారు. దేవస్థానం, గిరిజన మ్యూజియం, ఐటిడిఏ కార్యాలయంలో షాపులు ఏర్పాటు చేయించి జీవనోపాధికి చేయూతనిచ్చారు. ఆర్టీపి పథకం కింద నిరుద్యోగ గిరిజన యువకులకు వాహనాలు అందించారు. మహిళలు పురుషులతో ఏమాత్రం తీసుకోకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి అమలు దిశగా ప్రయత్నించారు

### పిసా చట్టం పకడ్బందీగా అమలు చేస్తూ....

గిరిజన గ్రామాలలో లభిస్తున్న సహజ వనరులు గిరిజనులుకే చెందేలా పిసా చట్టం ద్వారా మత్స్య సొసైటీల ఏర్పాటు, ఇసుక ర్యాంపులు మహిళలు నిర్వహించుకునేలా అవకాశాలు కల్పించి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారు.

### గిరిజన రైతాంగానికి చేదోడు వాదోడుగా

గిరిజన రైతాంగానికి పివో రాహుల్ ఎనలేని సేవలందించారు.

గిరిజన గ్రామాలలోని రైతులు పోడు భూములలో పంటలు పండించుకునే రైతులకు సేంద్రియ పంటలపై అవగాహన కల్పించి వారికి కరెంటు బోరు, మోటర్లు సబ్సిడీపై అందించడానికి ప్రత్యేక కృషి చేశారు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గిరిజన రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది.

దమ్మపేట మండలంలోని కొండరెడ్ల గిరిజన గ్రామాలలో లెవెన్ కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు పొడిగించుటకు దాదాపు 6 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. గిరిజనుల పోడు భూములలో వంద శాతం సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకు ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం ద్వారా 2 లక్షల 10 వేల గిరిజన రైతులకు, 6 లక్షల ఎకరాలకు రూ.12,600 కోట్లతో బోరు, సోలార్ మోటర్ నియోజకవర్గాల వారీగా అందించడానికి కృషి చేశారు.

### గిరిజన ప్రగతికి అడుగులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కొండ రెడ్లకు 274, ఇతర తెగల గిరిజనులకు 4,750 ఇండ్ల ప్రతిపాదనలకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించుటకు కృషి చేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్రరేఖకు దిగున ఉన్న గిరిజన కుటుంబాలలో 26 మందికి తక్షణ సహాయం కొరకు రూ.6.20 లక్షలు మంజూరుకు కృషి చేశారు.

దమ్మపేట మండలం పూసుకుంట, గోగులపూడి కొండ రెడ్ల గిరిజనులకు 12 బోరు బావులు, 11 కేవీ ట్రాన్స్ఫార్మర్లు, 12 లక్షల 14 వేల రూపాయల వ్యయంతో విద్యుత్ సరఫరాకు, గోగులపూడి గ్రామంలో రూ.49 లక్షలతో కొండ రెడ్ల నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో హస్తకళల శిక్షణ, అగర్బత్తి, సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగల పెంపకం,గుబ్బల మంగమ్మ గుడి దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ కై జనరేటర్ సౌకర్యం,వెదురు వస్తాద తయారీకి ఆధునిక యంత్రాలు అందించి వారి జీవనోపాధికి కృషి చేశారు.

### భళా ట్రైబల్ మ్యూజియం

అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో రూ.50 లక్షల రూపాయలతో మ్యూజియం ఆధునీకరణ పనులు చేపట్టి మ్యూజియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంలో సఫలికృతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించి మ్యూజియం అభివృద్ధికి రూ. 1 కోటి మంజూరుకు కృషి చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట వేసింది. కోయ, నాయకపోడు, లంబాడా, కొండ రెడ్లకు చెందిన గిరిజన సంస్కృతి ఇక్కడ పరిరక్షించబడుతోంది. గిరిజన సాంప్రదాయ వెదురు ఇల్లులు, మట్టి ఇల్లులు, మంచె, సెల్ఫ్ పాయింట్లు, పిల్లల బోటింగ్,,బాక్స్ క్రికెట్, పిల్లల ఆట స్థలం, విలువిద్య,ఇసుక వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్ట్, గిరిజన సంస్కృతి చిత్రాలు ఏర్పాటు చేయడంతో అవి యాత్రికులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా గిరిజన ఆహార వంటకాలను ఇక్కడ అందుబాటులో ఉంచటంతో యాత్రికులు ఆస్వాదిస్తున్నారు. నిత్యం వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ట్రైబల్ మ్యూజియం సందర్శిస్తున్నారు. విహార విజ్ఞాన యాత్ర స్థలంగా ఈ మ్యూజియంభాసిల్లుతోంది.గిరిజనుల కోయ భాష

అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి యువకులకు తెలియజేయడానికి ప్రతి ఆహ్వాన పత్రాలు, కోయ భాష తెలుగు లిపితో ముద్రించి వాటి పరిరక్షణకు కృషి చేశారు.భద్రాచలంలో నిర్వహించిన ముక్కోటి, శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి తన వంతు కృషి చేశారు.ప్రతి గిరిజన కుటుంబాలతో ఇంటి సభ్యుడిల వారితో కలిసి మెలిసి గిరిజన జాతరలు,భూమి పండుగలు,ఏరువాక పండుగలో పాల్గొంటూ వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ ఐటీడీఏ పీవో రాహుల్ వారిలో ఉత్సాహాన్నినింపుతున్నారు.మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్గా పని చేసిన కాలంలో పెద్దపల్లి ఎంపీ ఎలక్షన్లో బెల్లంపల్లి కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం తరఫున గవర్నర్ చేతులు మీదుగా ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.



# మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే చీకటి ఒప్పందాలు

- ఘాటు విమర్శ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర

ఓదెల/ పెద్దపల్లి జూన్ 24 (అక్షరం న్యూస్) గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే చీకటి ఒప్పందాలకు చేసుకున్నారని ఘాటు విమర్శ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ఈ సందర్భంగా కొలనూరు గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం దొందు దొందేనని ప్రజలను విపరీతమైనటువంటి అవస్థలకు గురిచేస్తూ తరతరాలుగా ఉన్న చెరువులలో మట్టి తీసుకువెళ్లేందుకు తాజా మాజీ ఎమ్మెల్యేలు చీకటి ఒప్పందం చేసుకున్నారని ఘాటు విమర్శ చేశారు అదేవిధంగా ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం ఎల్లో ప్రభుత్వం కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వ్యక్తులే అధికారాన్ని ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేలుగా చలాయిస్తున్నారని. వారి ఆగడాలకు అవధులు లేకుండా పోయాయని అన్నారు అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులలో విపరీతంగా మట్టి దందా నిర్వహిస్తూ స్థానిక ప్రభుత్వాధికారులు జిల్లా కేంద్ర కలెక్టర్ పెద్దపల్లి జిల్లాలో అధికారులు మొత్తం ఎమ్మెల్యే చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఎమ్మెల్యే ఏది చెప్తే అదే



చేస్తున్నారని విమర్శించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారు ఇచ్చిన 6 గ్యారంటీల ఎక్కడ పోయాయని కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఎక్కడ పోయిందని ఆడవాళ్లకు ఫ్రీ బస్సు వల్ల రాష్ట్రంలో అనేక కుటుంబాలు విడిపోతున్నాయని చిన్న సమస్యకే కేవలం ఆధార్ కార్డు పట్టుకొని. వెళుతున్న మహిళల కోసం భర్తలు అప్పుచేసి బస్సు చార్జీలు పెట్టుకొని వెతుకులాడే పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల అనేక సంసారాలకు ఇబ్బంది కలిగే అవకాశం కలిగించిన ప్రభుత్వమని విమర్శించారు అదేవిధంగా గ్రామాలలో విపరీతంగా మట్టి దాదా మరియు ఎమ్మెల్యే కనుసనల్లో నడుస్తుందని అన్నారు పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రావాలంటే కమిషన్లు ఇవందే వచ్చే పరిస్థితి లేదని విమర్శించారు పేద ప్రజల కోసం సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సొమ్మేనని అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కూడా సగం డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఈ సంగతి విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం మేమేదో చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సౌజన్యమని అన్నారు గతంలో ఎమ్మెల్యే అధికారంలోకి రాకముందు దేవాలయ భూములు అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాధీనం చేసుకోకపోతే నా నాలుక కోసుకుంటానన్న ఎమ్మెల్యే విజయ రమణారావు ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని విమర్శి దీని వెనుక ఆంతర్యం ఏముంటుందని ప్రజలు ఆలోచన చేయాలని తెలిపారు ఈ నేపథ్యంలో వీరిద్దరూ తోడు దొంగలేనని ప్రజలకు అర్థమైందని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జ్యోతిష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు పిరియడ్ మాజీ మండల అధ్యక్షుడు నారాయణస్వామి సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి మహేందర్ మాజీ సర్పంచ్ కైమున్నీసా డాక్టర్ తాజ్ పుల్ల సదయ్య అనిల్ రావు దాత రాకేష్ బిక్షపతి కొంగరి అనిల్ సత్యారెడ్డి శంకర్ తోపాటు మూర్చ నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మత రాజకీయాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు

# నిలబడాలి, కలబడాలి, పోరాడాలి...

- హిందువులు అందరూ బంధువులు అంటూ మత విద్వేష రాజకీయాలు..
- బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి..
- వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి..
- సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24/ వైరా (అక్షరంన్యూస్)

మత రాజకీయాలకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నిలబడాలి, కలబడాలి, తెగించి పోరాడాలని, కమ్యూనిస్టులు పోరాడేది అధికారం కోసం, పదవుల కోసం కాదని, దోపిడి రహిత సమాజం ఏర్పాటు కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వైరా పట్టణం, కొణిజర్ల మండలం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు రాజకీయ శిక్షణా తరగతుల్లో రెండవరోజు ఉదయం "మతం-మతోన్మదం" పాఠ్యాంశం కామ్రేడ్ బండారు రమేష్, సాయంత్రం "పార్టీ నిర్మాణం" పాఠ్యాంశం కామ్రేడ్ పి.సోమయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు ప్రయోజనాల కోసం మత రాజకీయాలు చేస్తున్న బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరమైన ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. హిందువులు అందరూ బంధువులు అంటూ విద్వేష రాజకీయాలు చేస్తూ ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులు శత్రువులు అంటూ మత విద్వేషలను రెచ్చగొడుతుందని, సామ్రాజ్యవాదానికి, బీజేపీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ 140 కోట్ల ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, భారతీయుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టివేస్తుందని, దోపిడీని కొనసాగించడానికి, రాజకీయ ప్రయోజనాల కోసం మతోన్మాదంతో మత విద్వేషలను రెచ్చగొడుతూ మనిషిని ఉన్మాదిగా మారుస్తుందని అన్నారు. భారతదేశ సరిహద్దు దేశాలలతో శత్రుత్వాన్ని పాటిస్తున్న మోడీ అమెరికాకు ఆప్త మిత్రులుగా ఊడిగం చేస్తున్నారని, పహల్గాం ఉగ్రవాదుల దాడి అవకాశంగా తీసుకొని ద్వారా ముస్లింలను శత్రువులుగా సృష్టిస్తున్నారని విమర్శించారు. భారతదేశంలోని కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య ప్రాంతాలలో ఉగ్రవాదులను అమెరికా రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తుందని ఆరోపించారు. అమెరికా ఉత్పత్తుల దిగుమతులపై సుఖాలు తగ్గించడం వలన వ్యవసాయ రంగం దివాలా తీస్తుందని, రైతుల తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలను సృష్టిస్తూ బిజెపి రాజకీయం చేస్తుందని, ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో దక్షిణ భారతదేశంలో పాగా వేసేందుకు బీజేపీ గట్టిగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి బనకచర్ల నీటి సమస్యను పరిష్కరించాలని, బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో పలు రకాల సమస్యలు తీష్టవేశాయని, కేంద్ర నిధులు రాకపోవడంతో కనిసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు ఆకలి, అధిక ధరలు సమస్యల పరిష్కరించడానికి, బిజెపిని నిలువరించడం, ఓడించడమే ప్రధాన ఎజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మేరుగు రమణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, దుళిపాళ్ళ వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, వైరా పట్టణం, కొణిజర్ల మండలం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం నశించాలి... ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

- అమెరికా యుద్ధోన్మదం నశించాలి.. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి..
- మోడీ మౌనం వీడి అమెరికా, దాడులను ఖండించాలి ..
- ఆర్మూజ్ జలసంధి మూసివేత వలన పెట్రోల్ ధరలు పెరుగుతాయి..
- భారతలో లీటర్ పెట్రోల్ ధర రూ" 120 పెరిగే అవకాశం..
- సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 /వైరా (అక్షరంన్యూస్)

సామ్రాజ్యవాదం, అమెరికా యుద్ధోన్మదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని,

విశ్వ గురువు మనమే అంటూ తనకు తానే ప్రకటించుకున్న మోడీ మౌనం వీడి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎం) వైరా పట్టణం, కొణిజర్ల మండల కమిటీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమాసియాలో ఇరాన్ ను లొంగదీసుకుని చమురు సంపదను కొల్లగొట్టేందుకు ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని, సామ్రాజ్యవాదం కాంక్షతో అమెరికా చేస్తున్న దుర్మార్గాన్ని ఐక్యరాజ్యసమితి, చైనా, రష్యా ఖండించినా ప్రపంచ విశ్వ గురువు మనమే అంటూ తనకు తానే ప్రకటించుకున్న భారతదేశ ప్రధాని మోడీ ఇంతవరకు నోరు మెదపలేదని విమర్శించారు. భారతదేశంలోని కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య ప్రాంతాలలో ఉగ్రవాదులను అమెరికా రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తుందని ఆరోపించారు. ఇరాన్ మీద అమెరికా దాడి చేసి ప్రపంచ దేశాలపై యుద్ధాన్ని రుద్దాలని ట్రంప్ ప్రయత్నం చేస్తున్నాడని, బాధ్యతారాహిత్యమైన ట్రంప్ దుశ్చర్య వలన ప్రపంచ దేశాలలో పలు రకాల సమస్యలను ఏర్పడతాయని అన్నారు. ఇరాన్ పై అమెరికా దాడులను వ్యతిరేకిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారని, అమెరికాతోపాటు ఇతర దేశాల్లోని ప్రజలు కూడా ఆందోళనల బాట పట్టి ట్రాంప్ వైఖరిని ఖండించారని అన్నారు. పచ్చిమాసియా యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయని, ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడితో క్రూడ్ ఆయిల్ ధరలు ఐదు నెలల గరిష్టానికి చేరాయని, హార్మూజ్ జల సంధి మూసివేత నిర్ణయంతో ఒక్క రోజులో చమురు ధర బ్యారెల్ కు 2.7% పెరిగి 79.12 డాలర్లకు చేరింది, రానున్న నెలలో 110 డాలర్లకు చేరుకుంటుందని గోల్డ్ మాన్ స్యాచ్ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. హర్మూజ్ జలసంధి నుంచి ప్రపంచానికి అవసరమయ్యే మొత్తం చమురులో 24% పైగా భారతదేశానికి 45 నుంచి 50 శాతం వరకు సరపరా అవుతుందని, రానున్న కాలంలో భారత దేశంలో లీటర్ పెట్రోల్ ధర 120 రూపాయలకు పెరుగుతుందని, ధరలు భారీగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గిన సమయంలోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ధరలు ఎడా పేడా పెంచింది. ఇప్పుడు ఇరాన్ ఆర్మూజ్ జల సంధి మూసివేత అవకాశంగా తీసుకుని పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడులను ఆపాలని, దౌత్యం ద్వారానే శాంతిని నెలకొల్పాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని, సామ్రాజ్యవాదం అమెరికా దాడులపై మోడీ తన వైఖరిని బహిరంగ ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, దుళిపాళ్ళ వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, వైరా పట్టణం, కొణిజర్ల మండలం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ చెప్పారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉదృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షకు పైగా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్.

- చురుకుగా సాగుతున్న నిర్మాణ పనులు..
- ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం..
- రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. 1.03 లక్షల ఇళు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసి) మినహా రాష్ట్రంలోని 95 నియోజకవర్గాలకుగాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని, వర్షాకాలం సీజన్ ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని, తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడుతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామని తెలిపారు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2%దీఎఖ% ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న 2%దీఎఖ% ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రధానంగా 2%దీఎఖ% అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609